# రంధ్రాన్వేషి*

## నెల్లూరు పవర్‌హౌస్ దోపిడి 2:

నెల్లూరు పవర్‌హౌసును పాలించే దొరిదొరివారు ప్రజలం కళ్లకన్ను పదేస్తున్నా. నెల్లూరువారు నోరు కదిలించకపోవటం విక్రమ సింహపురానికి సహజంగానే వున్నది.

కంపెనీ ఆదాయమెంత? దొరిదొరివారు భోజనం చేసినదెంత? పంచేసినదెంత? అని వాటాదార్లు ఒకనాడైనా యోచించినారా? పెద్ద పెట్టుబడిదారు జిల్లా బోర్డు ప్రకాశంగ్రహ్వట్టి అదిఅయినా యోచించలేదా? ఇంతవరకు నిద్రపోయినా, కలెక్టరు పాలన క్రిందకువచ్చిన యీదినాలలోనైనా కొంచెం కదలిక చూపలేదేదా?

జరిపోతీయండి అగాథ్రీయంగా విద్యుచ్ఛక్తి విధానం చూడండి—

1. మీటరు పూర్వం రు 30 లు. నెలదారుగ 0-8-0 వసూలుచేసినారు. అంటే 5. 6 ఏండ్లకు మీటరు కన్స్యూమర్ సొంతంకావాలి. ఇంకా పాతవాటిమీదగూడ దారుగ వసూలుచేస్తున్నారు. ఇది అఘాత్రీయం.

2. మీటర్ టెస్టింగు — కన్స్యూమర్ కొంతే చెయ్యాలంకావి. కంపెనీ. పాత - కొత్త అనకుండా. సొంతదారును అడగకుండానే టెస్టుచేసి 5 6 రూపాయలు వసూలుచేస్తున్నది ఇది అన్యాయం. అర్జి పెన్ను లేకపోయినా దోపిడి క్రిందికిరాదా?

3. కొత్త కనెక్షను కూలిగా 15 రూ. వసూలు కావి, పచ్చేమనుష్యులు ఒక్క పరికరంగూడ లేకుండా యుంటాయన్నే కర్చుపెట్టి, అరగంటలో పని పూర్తి చేసుకొని, పైకం చెతుకవేసుకోవడం దోపిడికాదా?

కన్స్యూమర్లారా, నిద్రలేవండి. చీటికి మాటికి తుపాకులేసే యీ విప్లవయుగంలోగూడ యింత మాంద్యమా?

## వీధులలో అద్దం:

మునిసిపల్ వీధులలో, ఇండ్లు కట్టుకొనేవారు రాయి రప్పావేస్తే మునిసిపాలిటి కొంత సుంకం వసూలు చేస్తున్నది. పైన కోర్టులో అపరాధాలుగూడ వసూలు చేస్తున్నారు. కట్టేవాళ్ల సామగ్రివి ఎక్కడపెట్టుకోవలెనో తెలియుతంలేదు. పన్ను లు చెల్లించిన దానికి యీమాత్రం సౌకర్యమైనా చూపవండా? ఎరే. పూరదకు ఒకవాన. పరికి ఒక వాన జరపటం న్యాయమా? పాప మహాపురుషుడు పార్లమెంటరీ సెక్రటరీ రాఘవయ్యామాత్యుడు (నియోగులు ఇది మన పూర్వపు సైటిల్. కొండవీటి రాఘవయ్యగానే మంత్రులమకొనేను) తన ఇంటిముందు పద్మా కంపెనీవారు లారీలపుద్యాన ఎంతమట్టిపోయించి వున్నారో మునిసిపల్ అధికారులు గమనించలేకపోతున్నారేమి? ఆ పద్మమట్టి యేటికట్టలది కాదుగదా? లారీయజమానికే యింత వెట్టిచాకిరి చేయడానికి అంత రాష్ట్రం ఏమైనావున్నదా? వెట్టిచాకిరి నేర్యంలో కూడ వుంటారుకొంది రాఘవయ్య (విలుకాని వర్గైలోదవ్వు).

## విద్యార్థులసమ్మె:

కాలేజివిద్యార్థుల సమ్మె - నిరశనవ్రతం సాగించారు. ముందిరే. ఈ సందర్భంలో కొన్ని సైడ్ లైట్లు కమ్యూనిస్టులు నందుచూచి చొవ్వలుఎక్కించి అదిస్తున్నారు, ఒకటి.

కమ్యూనిస్టు వానదగిట్టని (బలరామిరెడ్డి దప్ప) రాఘవయ్య, ఆట్లాబండ్లవారి యెర్రజెండాచూచి ఆబోతుమాదిరి ఎగిరిపడి, వాళ్లమనవిని చిత్తగించుకొని వీరు విద్యార్థులసమ్మె - అంటే పూర్తికమ్యూనిస్టు సమ్మెకు రు 10 లు చందా యిచ్చినారు. విద్యార్థుల జేబుకోవేసికోవడమా? రెండు.

మూడు: పురసౌధం సభను జరిపినపెద్దలు, పిల్లల దాగోగుం మనసులోదెబ్బకొని మాట్లాడినారు. విన తగిందే! కాని, పిల్లలవానినే ఎరుగని వి. వి. కృష్ణయ్య, ముంగమూరు సుబ్బారావుగారలుమాత్రం యితరుల పిల్లకాయలకు ధర్మోపదేశ చేసిపోయినారు. దీనినే నిష్కామకర్మ అంటారు భగవద్గీతానమాజం వారు.

—హారికుడు.

## నెల్లూరు ముచ్చట్లు: కొరవ

### పేపర్‌యూనియన్.

జిల్లా యెలెక్ట్రికల్ లేబర్‌యూనియన్ 14 తేది సమావేశమందు అనం వెంకటరెడ్డి, వి. మాధవరెడ్డి గార్లను గౌరవ అధ్యక్ష కార్యదర్శులుగా, శేషయ్య శ్రీనివాసులుగార్లను అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకున్నారు.

### వెంకట్రాం అండ్ కో వారి ధర్మం.

నెల్లూరు శాఖాప్రారంభోత్సవంనాడు చేసిన వాగ్దానప్రకారం రు 100 లు వెంగం ఒకటియవమ శ్రీ కస్తూరిదేవి విద్యాలయానికియిచ్చి వారి కృతజ్ఞతకు పాత్రులైనారు. ఎంతసంపాదించినా దివరకుదక్కేది చేసినసుకృత మొక్కటేసుమండి!

### రాజంగారి శిశుసంరక్షణ కేంద్రం

నెల్లూరు రాజంగారి శిశుసంరక్షణ కేంద్రమునకు అధ్యక్షులైన రాజంపతి సంక్రాంతినాడు విచ్చేసి పొంగలి పంచి పెట్టిరి. రెడ్‌క్రాస్‌వారు పైసంఘంలోని పిదతల్లులకు చీరలుయిచ్చిరి. తర్వాత రాజంపతిగారు అనాథశిశురక్షణాలయం వెళ్ళి బాలబాలికలకు పండ్లు పంచిపెట్టిరి.

### గప్‌చిప్

వింజమూరు స్టోరువద్ద బస్ ఓవర్‌లోడ్తని పది రూపాయలు జోబులోపడేవరకు విషయం గప్‌చిప్ అయిపోయిందని కాకివార్త.

### త్యాగయ్య రాక.

త్యాగయ్య పాత్రధారి నాగయ్యగారు ఫిబ్రవరిలో నెల్లూరు వస్తారని తెలిసి వారిని ఉచితరీతిని సత్కరించాలని ఆంధ్రనట విరాళాలిమ్మంటున్నది.

### హరిజన ప్రవేశం

ఎక్కడెక్కడ దేవాలయాల్లోనూ హరిజనప్రవేశం జరుగుతూవుంటే హరిజనసేవక సంఘాధ్యక్షులైనటువంటి బొమ్మారెడ్డిగారి గండవరం ఉదయకాళేశ్వర దేవాలయ విషయం యింకా ప్రయత్నమేలేదా?

## స్వాతంత్ర దినోత్సవం

### 1 వ పేజి కొరవ

యుం వల్లగాని, అధికార, అనధికారులమీదగాని మనకెట్టి సంఘర్షణలేదని మాకు తెలుసు నవస్థలు. హరిజనుల మర్యగం విభేదము నిర్మూలింప బడాలనియు, హిందువులు తమ నిత్యజీవనంలో యీ కారణమ్మమును విస్మరింపవలెననియు మేము తెలుసుకున్నాము ఇట్టి విభేదములు అహింసాచరణకు ప్రతిబంధకములు. మా మతవిశ్వాసములు భిన్నమైనను, మా అన్యోన్య సంబంధములందు ఒకేజాతి ఒకే రాజకీయార్థిక ఆశయములు కల్గిన భరతమాత బిడ్డలుగ మెలంగెదము.

ఏడులక్షల గ్రామాలను పునరుజ్జీవ పరచుటకు, ప్రజల దారిద్ర్యమును తొలగించుటకు నిర్మాణ కార్యక్రమంలో చరఖా, ఖద్దరుల ప్రధాన భాగములు. కావున మా వ్యక్తిగాపవరములకు ఖద్దరును, సాధ్యమైనంతవరకు చేతివృత్తులందు తయారైన వస్తువులను మాత్రమే వాడెదము; యితరులను గూడ యిందులకై ప్రోత్సహించెదము. మరియు మా శక్తికొలది, నిర్మాణ కార్యక్రమంలోని ఒకటి లేక యెక్కువ అంశములను అమలుజరుపుటకు ప్రయత్నించెదము

ప్రమాదకరమైన విపరీతకష్టముల నెదుర్కొని, భంగపరచబడి, తమ అస్థిహస్తులను కడకు స్వాతంత్ర్య సంగ్రామంలో తమ అసువులనుసైతము దానిచేసిన మా సహచరులకు భక్తిపూర్వక వందనము లర్పించుచున్నాము. ఆశయము పొందువరకు విశ్రాంతియనునది యుండరాదను విధ్యుక్తధర్మంను సర్వదా వారిత్యాగాలు మాకు స్మరింపజేస్తాయి

కాంగ్రెసు సిద్ధాంతములు, కార్యక్రమములను క్రమశిక్షణతో నిర్వహించుతామనియు, ఎప్పుడు అవసరమై, స్వతంత్రపోరాటముకు కాంగ్రెసుపిలుపు యిస్తుందో, ఆ క్షణంలో స్వతంత్ర పోరాటరంగంలో దుముకుటకు సిద్ధముగా యుంటామనియు యీనాడు ప్రతిజ్ఞచేయుచున్నాము.


24-1-47 ప్రారంభం

శోభనాచలవారి

గొల్ల-భామ




★ కృష్ణవేణి ★ అంజలీదేవి ★ రఘురామయ్య ★ ఠిగెల ★ వెల్లంకి ★ రేలంగి ★ చంద్రశేఖర ★ నారీమణి ★ కోటిరత్నం ★ నటించినారు.

★

డైరెక్టరు: సి. పుల్లయ్య

★

బెజవాడ — — — — — — — — మారుతి
కాకినాడ — — — — — — — — మినర్వా
బళ్లారి — — — — — — — — ముబారక్
కర్నూలు — — — — — — — — రామకృష్ణ
గుంటూరు — — — — — — — — రాధాకృష్ణ
విశాఖపట్టణం — — — — — — — — పూర్ణ
రాజమండ్రి — — — — — — — — మినర్వా

Distributors Except for MYSORE and NIZAMS

CHAMRIA TALKIE DISTRIBUTORS

MADRAS — BEZWADA — GUNTAKAL — SECMNDERABAD.


Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.